WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 197 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 13 జూలై 2025 | వెల : 2-00

## యువకుడి హత్య కేసులో..
# జనసేన వినుత దంపతులు అరెస్ట్

- మాజీ పీఏ హత్య కేసులో వినుతతో పాటు ఆమె భర్త, మరో ముగ్గురు కూడా..
- అదుపులోకి తీసుకున్న తమిళనాడు పోలీసులు
- రేణిగుంటలో చంపి.. శవాన్ని చెన్నైలోని ఓ కాలువలో పడేసిన నిందితులు
- హత్యకు కారణాలపై పలు అనుమానాలు.. వినుతపై జనసేన బహిష్కరణ వేటు



**స్వర్ణసాగరం, చెన్నై/ శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి జనసేన పార్టీకి చెందిన ఇన్‌ఛార్జ్ కోట వినుత ప్రస్తుతం తీవ్రమైన ఆరోపణలతో వార్తల్లో నిలిచారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో చోటుచేసుకున్న ఓ యువకుడి హత్య కేసులో ఆమె పేరును ఆరోపణలతో అనుసంధానించడంతో, జనసేన పార్టీ ఆమెను తాత్కాలికంగా బహిష్కరించినట్లు ప్రకటించింది. ఈ ఘటన పార్టీకి ఇబ్బందికరంగా మారడంతో అధిష్టానం తక్షణ చర్యలు తీసుకుంది.

**హత్య కేసు నేపథ్యం:**


చెన్నైలోని కూవంనదిలో లభించిన శ్రీకాళహస్తి యువకుడి మృతదేహంపై ఆరా తీసిన పోలీసులు జనసేన నేతల హస్తం ఉన్నట్లు గుర్తించారు. శ్రీకాళహస్తి మండలం బక్కిసంపాలెం చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే యువకుడిగా గుర్తించిన తమిళనాడు పోలీసులు. శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జ్ కోటా వినూత వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడుగా తేల్చారు. గత కొన్నేళ్లుగా జనసేన ఇన్‌ఛార్జ్ కోటా వినూత, ఆమె భర్త చంద్రబాబు వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడు ప్రవర్తన బాగా లేకపోవడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ మేరకు గత జూన్ 21 నుంచి డ్రైవర్ రాయుడును విధుల నుంచి తొలగించినట్లు వినూత దంపతులు సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. ఈ నేపథ్యంలోనే రాయుడు అదృశ్యం అయ్యాడు.

**విచారణ ఇంకా కొనసాగుతోంది:**

తర్వాత చెన్నైలో రాయుడు డెడ్ బాడీ వెలుగు చూసింది. ఈ కేసులో అనుమానితులుగా 5 మంది నిందితులను అదుపులో తీసుకున్న పోలీసులు చెన్నై మింట్ పరిధిలోని సెవెల్ హిల్స్ పీఎస్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వినూత, ఆమె భర్త చంద్రబాబు ఉన్నారు. ఈనెల 8న చెన్నైలోని కూవం నది ఫోర్త్ క్రాస్‌లోని ఎంఎస్ నగర్ హౌసింగ్ బోర్డు వెనుక రాయుడు డెడ్‌బాడీని పడేసిన నిందితులను సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు. హత్య జరిగినట్లు భావించారు. నిందితుల్లో శ్రీకాళహస్తికి చెందిన శివకుమార్, గోపి, దాసర్‌లు కూడా ఉన్నారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్న పోలీసులు నిందితులను శ్రీకాళహస్తి తీసుకొచ్చి విచారిస్తున్నారు.

**జనసేన హైకమాండ్ చర్యలు:**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి జనసేన ఇంచార్జ్ వినూత కోటపై వేటు పడింది. జనసేన పార్టీ నుంచి బహిష్కరిస్తూ అధిష్టానం లేఖ విడుదల చేసింది. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా, పార్టీ విధివిధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు - మిగతా3లో



## మన దేశ శక్తులు అవే

- ‘మీరు నూతన ప్రయాణం సాగిస్తున్న తరుణంలో మిమ్మల్ని అభినందిస్తున్నాను
- భారతదేశానికి రెండు శక్తులు ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది
- అవి ఇక్కడి జనాభా, ప్రజాస్వామ్యం
- నేను ఇటీవలే ఐదు దేశాల పర్యటన నుండి తిరిగి వచ్చాను : ప్రధాని మోదీ



## కుర్చీ అంత ఈజీగా దొరకదు

- చిక్కితే వదలొద్దు: డీకే శివకుమార్
- కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు
- ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు
- మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



## అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

- తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలి
- విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే
- మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం

## ఈనెల 15 16 సీఎం చంద్రబాబు
# ఢిల్లీ పర్యటన

- అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీకానున్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై వారితో చర్చించనున్న సీఎం
- మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్ లో పాల్గొననున్న సీఎం



**స్వర్ణసాగరం అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న - మిగతా3లో

## నటుడు కోట శ్రీనివాసరావు
# కన్నుమూత




**స్వర్ణసాగరం హైదరాబాద్**

తెలుగు సినిమా ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య, వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. నాలుగూదశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలను పోషించిన కోట శ్రీనివాసరావు 750కు పైగా చిత్రాల్లో నటించారు. కోటా మృతితో తెలుగు సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతిలో మునిగి పోయింది. అనేక మంది నటీనటులు ఆయన మృతికి విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తమ సంతా పం తెలియజేస్తున్నారు.

## పోలీసు రాజ్యమా?..
## బాబు నియంతృత్వ రాజ్యమా?

- ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కుతో పాటు, నిరసన వ్యక్తం చేయడం అనేవి ఒక పునాది వంటివి.
- ప్రజలు తమ సమస్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారం కోరడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు
- కానీ, దురదృష్టశాత్తూ మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కులను, చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తోంది



# వాటర్ బాంబు..



**ఇటానగర్ :** చైనా టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై భారీ జలవిద్యుత్ ఆనకట్టను నిర్మిస్తుండటం భారత్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ఈ ప్రాజెక్టును 'వాటర్ బాంబ్'గా అభివర్ణించారు. చైనా సైనిక ముప్పు కంటే ఈ ఆనకట్టే ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉందిటిబెట్‌లో యార్లంగ్ త్సాంగ్పోగా పిలువబడే బ్రహ్మపుత్ర నది, అరుణాచల్ ప్రదేశ్, అస్సాంల గుండా ప్రవహించి బంగ్లాదేశ్‌లోకి వెళుతుంది. చైనా ఈ ఆనకట్టతో నదీ ప్రవాహాన్ని నియంత్రించగలదు. వర్షాకాలంలో నదికి భారీ వరదలు వచ్చినప్పుడు, చైనా ఒక్కసారిగా నీటిని విడుదల చేస్తే దిగువన ఉన్న భారత ప్రాంతాలు, ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని సియాంగ్ బెల్ట్, అస్సాం తీవ్రంగా ముంపునకు గురవుతాయి. దీనివల్ల లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ఈ ఆనకట్ట వల్ల సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోయే ప్రమాదం కూడా ఉందని ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. చైనా అంతర్జాతీయ జల ఒప్పందాలపై సంతకం చేయకపోవడం, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను పంచుకోకపోవడం భారత్ ఆందోళనకు ప్రధాన కారణం. భూకంపాలు సంభవించే అవకాశం ఉన్న భౌగోళికంగా సున్నితమైన ప్రాంతంలో ఈ డ్యామ్ నిర్మాణం మరింత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఈ ఆనకట్ట కూలిపోతే, దిగువనున్న ప్రాంతాలకు ఊహించని నష్టం వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో, భారత్ కూడా తన నీటి అవసరాలు, వరద నియంత్రణ కోసం అరుణాచల్ ప్రదేశ్‌లో ఒక ప్రాజెక్టును నిర్మించే ఆలోచనలో ఉంది. ఇండియా బార్డర్‌కు కేవలం 50 కి.మీ దూరంలో ఉన్న యార్లుంగ్ త్సాంగ్పోపై చైనా నిర్మించనున్న రహస్య మెగా ఆనకట్టను అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు "టిక్కింగ్ టైమ్ బాంబ్" అని అభివర్ణించారు. భారీ రిజర్వాయర్ సామర్థ్యం మరియు డేటాపై సున్నా పారదర్శకతతో, నిపుణులు దిగువన పర్యావరణ, వ్యూహాత్మక మరియు మానవతా ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు.


# మస్టర్లలో మాయాజాలం

**ఉపాధి కూలీలను దగా చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్**
**కంపెనీల కార్మికులకు జాబ్ కార్డులు**
**పనికిరాని వారి అకౌంట్లో వేలకు వేలు జమవుతున్న వైనం**
**ఉపాధి కూలీలను నిలువు దోపిడీ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్**
**కంపెనీలలో జాబ్ చేస్తున్న వాళ్ల పేర్లు మాస్టర్లలో నమోదు**
**ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉపాధి కూలీలు**

కోట : స్వర్ణసాగరం

ఉపాధి హామీ పథకం అవినీతిమయమైంది. మండల పరిధిలోని కొత్తపాలెం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగి ఉపాధి కూలీలను దగచేస్తూ మాస్టర్లలో మాయాజాలం చేస్తూ దొంగ పేర్లు నమోదు చేసి సొమ్ములు చేసుకుంటున్నాడని విశ్వనాథపురం అగ్రహారం ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం గాను ఉపాధి హామీ పనులు మొదలై జరుగుతున్న క్రమంలో ఉపాధి హామీ పనిలో భాగంగా మాస్టర్లలో అనేక అవకతవకలు జరిగాయని వేతనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నిరుపేదలకు చేతినిండా పని కల్పించి వాళ్లు నిశ్చయంగా జీవించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దోహద పడుతుంది. ఐతే ఫీల్డ్ అసిస్టెంట్ చేతి వాటం ప్రదర్శించుతుండడంతో పనిచేసిన వారికి దక్కవలసిన ఉపాధి నిధులు పనికిరాని వారి పేర్లుకి జమవుతున్నాయని ఎప్పుడు కూలీకి వెళ్ళని గృహిణిల పేర్లమీద పలు కంపెనీలలో ప్రవేటు ఉద్యోగులు, కంపెనీ కార్మికుల పేరుతో జాబ్ కార్డులు జారీ చేసి వారు పనులకు హాజరవుతున్నట్లు చూపి జేబులు నింపుకుంటున్నారని కూలీలు చేసిన పనికన్న పనికిరాని వారికి అదనంగా లబ్ధిచేకురిస్తూ అందులో కొంతమొతన్ని లంచం రూపంలో మింగేస్తున్నారని అలా చేస్తున్నరని ఒకరు ఇద్దరు కాదు సుమా రు 30 మందికి పైగా పనులు చెయ్యాకనే ఉపాధి కూలీలుగా రికార్డులలో పేర్లు నమోదవ్వుతుండడంతో పని చెయ్యనివారి బ్యాంక్ అకౌంట్‌లో వేలకు వేలు జమవుతున్నాయని పనికిరాని వారికి ఎంతో కొంత ముట్టజెప్పి మిగతా మొత్తం ఫీల్డ్ అ సిస్టెంట్ కాజేస్తున్నారని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. బంధుత్వాన్ని, స్నేహాన్ని అడ్డుపెట్టుకొని తనకు కావల సిన వారికి పనికిరానికి వారికి మాస్టర్లలో హాజరు వేయడంతో పనిచేసిన వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కడంలేదని ఫీల్డ్ అసిస్టెంట్ తనకిష్టం వచ్చినట్లు ప్రవర్తించడమే కాకుండా అడిగిన వారిపై దౌర్జన్యానికి దిగుతూ అంతా నా ఇష్టం నా ఇష్టం ఉన్న వాళ్ళకి ఇష్టం వచ్చినట్లు హాజరు నమోదు చేస్తానని మీకు చేతనైంది చేసుకొండి అంటూ ఇష్టం వచ్చినట్లు దురుసు గా ప్రవరిస్తున్నాడు అని ఉపాధి కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నదాధికారులు స్పందించి వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకో వాలని వేతలదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

**ఢిల్లీ:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగెంట్ బ్యూరో' ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు అంటూ వ్యాఖ్యలు చేశారు. తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే. మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం. విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు. నివేదికపై మేము వారితో సమన్వయం చేసుకుంటున్నాం. తుది నివేదికలు త్వరలో వస్తాయని మేము ఆశిస్తున్నా. అనంతరం, ఒక నిర్ణయానికి వచ్చే వీలు ఉంటుంది. పైలట్లు, సిబ్బంది పరంగా ప్రపంచంలో మనకు అత్యంత అద్భుతమైన శ్రామిక శక్తి ఉంది. ఇది నేను నిజంగా నమ్ముతున్నాను. పైలట్లు, సిబ్బందే విమానయాన పరిశ్రమకు వెన్నెముక' అని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంపై ఏఏఐబీ మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. ఈ నివేదికలో.. ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు రిపోర్టులో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చినట్లు తెలిపింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. క్షణాల్లో రెండు ఇంజిన్లకు ఫ్యూయెల్ సరఫరా నిలిచిపోయింది. గాల్లోనే రెండు ఇంజిన్లు ఆగిపోయాయి. టేకాఫ్ అయిన 32 సెకన్లలోనే క్రాష్‌ల్యాండ్ అయినట్టు తెలిపింది. ఈ మేరకు కాక్‌పిట? వాయిస్‌లో పైలట్ సంభాషణ రికార్డు అయినట్టు చెప్పుకొచ్చింది. ఇదే సమయంలో ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. అలాగే, ప్రమాదానికి ముందు విమానాన్ని ఎలాంటి పక్షి సైతం ఢీకొట్టలేదని వెల్లడించింది.



## జులై 15న భూమికి చేరుకోనున్న శుభాన్షు శుక్లా..
## వారం రోజులపాటూ క్వారంటైన్

యాక్సియం-4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాముల తిరుగు ప్రయాణం తేదీ ఖరారైన విషయం తెలిసిందే. జులై 14న వారి తిరుగు ప్రయాణం చేపడుతున్నట్లు నాసా గురువారం ప్రకటించింది. జులై 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం) ఫ్లోరిడా తీరంలో ల్యాండ్ కానున్నారు. అయితే, వ్యోమగాములు భూమికి చేరిన తర్వాత ఏడు రోజులపాటూ క్వారంటైన్‌కు తరలించనున్నట్లు ఇస్రో తాజాగా తెలిపింది. జీరో గ్రావిటీలో గడిపి వచ్చిన వ్యోమగాముల శరీరాలు భూ వాతావరణానికి అలవాటు పడేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది.



## 15న ఇండియాకు టెస్లా



**ముంబై :** మొత్తానికి భారత్ లో ఎలాన్ మస్క్...అతని టెస్లా కంపెనీ అడుగుపెడుతోంది దీనికి సంబంధించి మొత్తం రంగం సిద్ధమైంది. ఈ జులై 15న భారత్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ లాంచ్ చేయబోతున్నట్లుగా టెస్లా ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ కొత్త పోస్టర్ ను కూడా లాంచ్ చేసింది. ముంబై బీకేసీలో తన మొదటి షోరూమ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబాయ్ లలో తమ సంస్థలలో పనిచేసేందుకు లింక్&ఢ ఇన్ వేదికగా టెస్లా నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో తొలి షోరూమ్ ను ఈ నెల ముంబైలో ప్రారంభించబోతుంది. టెస్లా ఎంట్రీతో భారతీయ ఈవీ రంగం మరింత వేగవంతమవుతుందని నిపుణులు భావిస్తున్నారు. ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కోసం టెస్లా 4,000 చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ముంబైలోని కుర్లా వెస్ట్ లో ఇది ఉంది. దీనిని కార్ల సర్వీస్ సెంటర్ కింద ఉపయోగించనున్నారు. పుణెలో ఇంజనీరింగ్ హబ్, బెంగళూరులో రిజిస్టర్డ్ కార్యాలయం, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) సమీపంలో తాత్కాలిక కార్యాలయంతో సహా ప్రస్తుతం భారతదేశంలో నాలుగు టెస్లా ఆఫీసులున్నాయి. షోరూం ప్రారంభానికి ముందు కంపెనీ దాదాపు 1 మిలియన్ డాలర్ల (రూ.8.58 కోట్లు) ఎలక్ట్రిక్ వాహనాలు, సంబంధిత వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో ప్రధానంగా చైనా, అమెరికాల నుండి దిగుమతి చేసుకున్న ఆరు కార్లలో మోడల్ వై కార్లు ఉన్నాయి. విదేశీ ఎలక్ట్రిక్ వాహనాలపై భారత్ సుమారు 70% దిగుమతి సుంకం విధిస్తున్నప్పటికీ టెస్లా ఈ వాహనాలను తీసుకువస్తోంది. వీటితో పాటూ త్వరలోనే టెస్లా ప్లాంట్ ఇండియా ఏర్పాటు చేసే దిశగా కంపెనీ యోచిస్తోంది.

## మన దేశ శక్తులు అవే

న్యూఢిల్లీ: వికసిత భారత నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడంలో ప్రభుత్వాన్నికున్న నిబద్ధతను రోజ్‌గార్ మేళా ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన శనివారం ఢిల్లీలో జరిగిన 16వ ఎడిషన్ రోజ్‌గార్ మేళా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజాగా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా చేరిన 51 వేలకు పైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారిని ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ 'మీరు నూతన ప్రయాణం సాగిస్తున్న తరుణంలో మిమ్మల్ని అభినందిస్తున్నాను. భారతదేశానికి రెండు శక్తులు ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది. అవి ఇక్కడి జనాభా, ప్రజాస్వామ్యం. నేను ఇటీవలే ఐదు దేశాల పర్యటన నుండి తిరిగి వచ్చాను. ఈ సందర్భంగా ఇతర దేశాలతో మనం చేసుకున్న ఒప్పందాలు ఖచ్చితంగా మన యువతకు ప్రయోజనం చేకూరుస్తాయి' అని ప్రధాని పేర్కొన్నారు. యువత ఉపాధి కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం రోజ్‌గార్ మేళా నిర్వహిస్తోంది. యువతకు సాధికారత కల్పించడం, దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని పెంచడం కోసం దీనిని చేపట్టింది. రోజ్‌గార్ మేళా ప్రచారం ప్రారంభించినప్పటి నుండి, దేశవ్యాప్తంగా 10 లక్షలకుపైగా నియామక ఉత్తర్వులు అందించారు. 16వ ఎడిషన్ రోజ్‌గార్ మేళా దేశ వ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగింది. రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మం త్రిత్వ శాఖ, పోస్టల్ శాఖ, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖలతో సహా వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ లు, విభాగాలలో నియామకాలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి మోదీ సోషల్ మీడి యా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో యువత సాధికారత విషయంలో ప్రభుత్వనిబద్ధతను పునరుద్ఘాటించారు. 'అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశాన్ని నిర్మించడంలో యువ స్నేహితుల భాగస్వామ్యాన్ని పెంచాలని నిశ్చయించుకున్నాం. దీనిలో భాగంగా జూలై 12న ఉదయం 11 గంటలకు, వేలాది మంది యువతకు నియామక పత్రాలు అందజేస్తాం. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొంటున్నాను' అని ఆ పోస్టులో తెలిపారు.

## కుర్చీ అంత ఈజీగా దొరకదు



**బెంగళూరు:** కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై రాజకీయం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నారు. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. కుర్చీ దొరికితే వదలొద్దంటూ అధికార పీఠంపై తనకున్న ఆసక్తి గురించి ఆయన నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో న్యాయవాదుల సంఘం ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఇక్కడ చాలామంది లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా అందులో కూర్చోవట్లేదు. కానీ, మేమందరం మాత్రం ఓ కుర్చీ కోసం తీవ్ర పోరాటాలు చేస్తుంటాం. కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు. ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు. అందులో కూర్చోవాలి. మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని కర్ణాటక డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్.. నా సర్వస్వం: డీకే**

ఆయన వ్యాఖ్యలతో అక్కడున్నవారంతా నవ్వులు చిందించారు. అయితే, ఇందులో ఆయన అధికారం అనే పదాన్ని ఉపయోగించనప్పటికీ.. రాష్ట్ర రాజకీయాలను ఉద్దేశించే డీకే ఇలా మాట్లాడారంటూ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే డీకే, సిద్ధరామయ్య ల మధ్య కుర్చీలాట మొదలైన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై హస్తం పార్టీ తీవ్ర కసరత్తు చేసింది. చివరకు సీనియార్టీ, ఇతరత్రా అంశాలను దృష్టిలోపెట్టుకొని సిద్ధరామయ్యను హైకమాండ్ ఎంచుకుంది. అయితే, రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని అప్పటినుంచే ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ స్పష్టతనిస్తూనే ఉన్నా.. రాజకీయం మాత్రం రసవత్తరంగా మారింది. అయితే, సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. అందుకే.. ఆయనను కొనసాగించేందుకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

మా కలం - సామాన్యుడి బలం RNI No : APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?

గుంటూరు: ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వ యంత్రాంగంతో అణిచివేస్తున్న చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో శనివారం ఆయన సుదీర్ఘమైన ఓ పోస్ట్ ఉంచారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కుతో పాటు, నిరసన వ్యక్తం చేయడం అనేవి ఒక పునాది వంటివి. ప్రజలు తమ సమస్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారం కోరడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ, దురదృష్టశాత్తూ మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కులను, చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తోంది. పోలీసు యంత్రాంగాన్ని, వారి అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ ప్రశ్నించే గొంతుకలను నిర్దాక్షిణ్యంగా నొక్కేస్తున్నారు. అది ఏ స్థాయికి చేరిందంటే, అసలు మనం అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక నియంతృత్వంలోనా? అనే సందేహం కలుగుతోంది'. 'ప్రజలు తమ సమస్యలు లేవనెత్తినా, వారికి మద్దతుగా విపక్షం గళం విప్పినా ప్రభుత్వం సహించడం లేదు. దారుణంగా వేధిస్తున్నారు. లేని కేసులు సృష్టిస్తూ వారి గళాన్ని నొక్కడంతో పాటు, అసలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారే ఉండకూడదన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్రంలో ఏ ఒక్కరిని కూడా ఈ ప్రభుత్వం విడిచిపెట్టడం లేదు. అలా ప్రజాస్వామ్య స్ఫూర్తి, పౌర హక్కులకు తీవ్ర భంగం కలిగిస్తున్నారు'.

'దీని వెనక ఉన్న ప్రధాన ఉద్దేశం ఒక్కటే. ఒక పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించడంతో పాటు, ప్రతిపక్షం అనేది లేకుండా చేయాలి. అలాగే ప్రశ్నించే ఏ గొంతుకా ఉండొద్దు'. అదే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. ఆ దిశలో ఈ ప్రభుత్వం చేసిన, చేస్తున్న చర్యలు. పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్యాన్నే అణిచి వేసేలా వ్యవహరిస్తున్న తీరు.. వివరాలు చూస్తే..

**ఫిబ్రవరి 19, 2025. గుంటూరు మిర్చియార్డు.**
దారుణంగా ధరలు పతనం కావడంతో, మిర్చి రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకుని, వారిని పరామర్శించేందుకు గుంటూరు మిర్చియార్డును సందర్శించాను. మిర్చి ధరలు రూ.27 వేల నుంచి ఏకంగా రూ.8 వేలకు పడిపోయాయి. ఆ



పరిస్థితుల్లో నేను గుంటూరు మిర్చియార్డు సందర్శించి, ఆ రైతులను పరామర్శిస్తే కేసు నమోదు చేశారు.

**ఏప్రిల్ 8, 2025. శ్రీ సత్యసాయి జిల్లా. రామగిరి.**
'టీడీపీ మూకల చేతిలో దారుణహత్యకు గురైన మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరిలో పర్యటించాను. దానిపైనా కేసు నమోదు చేశారు. వైయస్సార్‌సీపీ రాప్తాడు నియోజకవర్గం కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైనా కేసు పెట్టారు.

**జూన్ 11. 2025. ప్రకాశం జిల్లా పొదిలి.**
'ఏ మాత్రం గిట్టుబాటు ధర లేక నానా ఇక్కట్లు పడుతున్న పొగాకు రైతులను పరామర్శకు వెళ్తే ఏకంగా మూడు కేసులు నమోదు చేశారు. పొగాకు బోర్డు సూచన మేరకు రైతులు 20 శాతం పొగాకు ఎక్కువ సాగు చేశారు. కానీ, ధరలు మాత్రం దారుణంగా పతనమయ్యాయి. ఈ పరిస్థితుల్లో నేను పొగాకు రైతుల పరామర్శకు వెళ్తే 3 కేసులు పెట్టారు. 15 మంది రైతులను జైళ్లకు పంపడంతో పాటు, నలుగురిని అరెస్టు చేశారు. చివరకు న్యాయస్థానం కూడా ఈ చర్యను తప్పు బట్టింది.

**జూన్ 18, 2025. పల్నాడు జిల్లా సత్తెనపల్లి.**
'గత ఏడాది ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పోలీసుల దారుణ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న మా పార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్తే, అక్కడా కేసులు నమోదు చేశారు. 5 కేసులు నమోదు చేయడంతో పాటు, ఏకంగా 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్లు ప్రదర్శించిన ఇద్దరిని అరెస్టు చేశారు.

**జూలై 9, 2025. బంగారుపాళ్యం. చిత్తూరు జిల్లా.**
'ఏ మాత్రం కొనుగోళ్లు లేక తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన తోతాపురి మామిడి రైతులను పరామర్శించేందుకు చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యంలోని మార్కెట్‌యార్డును సందర్శిస్తే.. అక్కడా ఏకంగా 5 కేసులు నమోదు చేశారు. 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజులు గడిచినా, వారి అరెస్టు చూపలేదు. కోర్టులో ప్రవేశపెట్టలేదు. వారంతా ఇంకా పోలీసుల అదుపులోనే ఉన్నారు.

**రాష్ట్రంలో జరుగుతున్న అణచివేతలపై వైఎస్ జగన్ ఆగ్రహం**
'ప్రతి కేసుకు సంబంధించి ఒక ముగ్గురు, నలుగురి పేర్లు పెట్టి.. ఇంకా ఇతరులు అని రాస్తున్నారు. ఆ విధంగా తాము టార్గెట్ పెట్టుకున్న వారిని ఆ తర్వాత ఆ కేసులో జోడిస్తున్నారు. నా ప్రతి పర్యటనలో కూడా ప్రజలెవ్వరూ రాకుండా, తీవ్ర నిర్భంధం విధిస్తున్నారు. వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు నోటీసులు జారీ చేయడమే కాకుండా, వారిని ముందస్తుగా హౌజ్ అరెస్ట్ చేస్తున్నారు. చివరకు రైతులను కూడా ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు. వారు రాకుండా నియంత్రించే కుట్ర చేస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ చెక్‌పోస్టులు పెట్టి, అడ్డుకుంటున్నారు'.
రాష్ట్రంలో ఉన్నది ఒకే ఒక విపక్షం. ప్రజా సమస్యలపై పోరాడేది కూడా విపక్షమే. కానీ మా పార్టీని కూడా అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ.. అణిచివేసే ప్రయత్నాన్ని సీఎం చంద్రబాబుగారు నిరంతరం కొనసాగిస్తున్నారు. లేని కేసులు బనాయించడం, అరెస్టులు చేయడం, ఆ విధంగా దారుణంగా వేధించడం పరిపాటిగా మారింది. ఆ విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించడమే కాకుండా, వాయిస్‌లెస్ పీపుల్ వాయిస్‌ను నొక్కేస్తున్నారు'. విధంగా అడ్డగోలు హామీలిచ్చి, ఏవీ అమలు చేయకుండా ఉన్న తమను ఎవరూ ప్రశ్నించకూడదు. వాటిపై ఎవరూ మాట్లాడకూడదు అనే విధంగా ఈ ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరిస్తోంది

# రచ్చగా మారుతున్న మామిడి ధర

తిరుపతి : మామిడి ధర.. ఇప్పుడు రచ్చగా మారింది. ఏపీలో రాజకీయాన్ని రంజుగా మార్చింది. మద్దతు ధర అందకపోవడంతో రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ రంగు పులుముకుంది. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది మామిడి ధర పతనానికి అసలు కారణమేంటి. మామిడి రైతుకు ఎందుకింత కష్టం వచ్చిందన్న దానికంటే మ్యాంగో ఫైట్ చేస్తున్న పొలిటికల్ పార్టీలదే పెద్ద సమస్యగా మారింది. కర్షుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే? చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగం కష్టాలకు బోలెడన్ని కారణాలు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా మామిడి ధరలు పతనం కావడంతో కంటతడి పెడుతున్న రైతాంగం పండిన పంటను అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణంతో పాటు ఈ ఏడాది దిగుబడి అమాంతంగా పెరగడంతో మామిడి కొనేవారు కరువయ్యారు. దీంతో మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ అస్త్రంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోగా రైతుకు మాత్రం తీపి పంట చేదుగానే మిగిలిపోయింది. అసలు ఈ ఏడాది ఎందుకు మామిడి రైతకు ఎప్పుడూ లేనంత కష్టం వచ్చిందన్న విషయాలను ఆరా తీస్తే అనేక కారణాలు వెలుగు చూస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడిపై ఉద్యానవన శాఖ ఇస్తున్న లెక్కలను పరిశీలిస్తే కారణాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో 56 వేల హెక్టార్లలో మామిడి సాగు జరగా ఈ ఏడాది దిగుబడి 8.40 లక్షల టన్నుల మామిడి దిగుబడి జరిగింది. గతేడాది 56 వేల హెక్టార్ల లోనే మామిడి సాగు ఉండగా దిగుబడి మాత్రం దాదాపు 3.35 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది. అంటే గతేడాది హెక్టార్‌కు 6 టన్నుల మామిడి దిగుబడి రాగా, ఈ ఏడాది హెక్టారు కు 15 టన్నుల మామిడి దిగుబడి అయింది. రైతు ఊహించనంత దిగుబడి రావడానికి వాతావరణ పరిస్థితులు కూడా ఏడాది అనుకూలించాయి. మరోవైపు ఏప్రిల్ మే వరకు వర్షాలు రావడంతో మామిడి సైజు విపరీతంగా పెరిగింది. మామూలుగా 350 నుంచి 400 గ్రాముల బరువు తో దిగుబడి వచ్చే మామిడి ఈ ఏడాది 700 నుంచి 750 గ్రాముల వరకు కాయ సైజు పెరిగింది. దీంతో హెక్టారుకు రెండింతల నుంచి మూడింతల దాకా దిగుబడి పెరిగింది. ఇక మామిడి ధర విషయంలోనూ గతేడాదికి ఏడాది ధరకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతేడాది టన్ను తోతాపూరి మామిడి రకం రూ. 22 నుంచి 26 వేల దాకా రైతులకు లభించింది. అయితే ఈ ఏడాది టన్ను ధర రూ. 10 వేలు కూడా అందరి పరిస్థితి



నెలకొంది. పల్ప్ పరిశ్రమలు టన్నుకు రూ. 6 వేల దాకా ఇస్తుంటే ప్రభుత్వం ప్రోత్సాహక ధరగా టన్నుకు రూ.4 వేలు చెల్లిస్తోంది. ఈ లెక్కన టన్ను తోతాపూరి మామిడి కి రూ. 10 వేలు ధర దక్కుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే చిత్తూరు జిల్లాలో మార్కెట్ యార్డ్‌ల వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు టన్ను ధర రూ.3 వేలకు మించి ఇవ్వక పోవడంతో రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. మరోవైపు పల్ప్ యాజమాన్యాలు టన్ను మామిడికి రూ. 8 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. నష్టాలను సాకుగా చూపి టన్ను కు రూ.6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. అయితే రేటు కూడా ఇచ్చి కొనుగోలు చేయని పల్ప్ యాజమాన్యాల తీరు రైతులకు సంకటంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధర కూడా రైతుల ఖాతాలకు చేరకపోవడంతో రైతుకు మద్దతు ధర గాలిలో దీపంగా మారింది. ఇక మరో కారణం రాష్ట్రంలో అన్నిచోట్ల ఒకేసారి మామిడి సీజన్ ప్రారంభం కావడం. గతేడాది ముందుగా కృష్ణ ఆ తరువాత ఇతర జిల్లాల నుంచి మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది అంతటా ఒకేసారి మామిడి రైతు చేతికి అందింది. ఇక ఈ ఏడాది మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలపైనా అనేక విమర్శలు రాగా మామిడి రైతుకు సరైన ధర లభించక పోవడానికి పల్ప్ యూనిట్ యాజమాన్యాలు కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 44 పల్ప్ ప్రాసెస్ యూనిట్లు ఉండగా ఈ ఏడాది 39 యూనిట్లు మాత్రమే మామిడి గుజ్జు తయారీ చేశాయి. గతేడాది పల్ప్ పరిశ్రమల్లో తయారైన మామిడి గుజ్జు ఎక్స్పోర్ట్ కాకపోవడంతో పెద్ద ఎత్తున నిల్వలు ఉండడం కూడా ఒక కారణం అయ్యింది. రూ. కోట్ల విలువచేసే పల్ప్ పరిశ్రమంలోనే ఉండిపోవడంతో ఈ ఏడాది ప్రాసెస్ చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి ఏటా మే 20 తరువాత పల్ప్ యూనిట్లు ప్రాసెసింగ్ ప్రారంభిస్తుండగా ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జూన్ 7 న గుజ్జు పరిశ్రమలు తెరుచుకున్నాయి. దీంతో ఒకేసారి మామిడి దిగుబడి రావడం, రైతులు పల్ప్ ఇండస్ట్రీస్ కు మామిడిని విక్రయించేందుకు ప్రయత్నం చేయడంతో గందరగోళం నెలకొంది. దిగుబడికి తగ్గట్టుగా డిమాండ్ లేకపోవడం కూడా సమస్యగా మారిపోయింది. చిత్తూరు జిల్లాలో ఇప్పటిదాకా 2.42 లక్షల టన్నుల మామిడి పల్ప్ యూనిట్లు కొనుగోలు చేయగా ఇంకా పొలాల్లోనే 1.48 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉండిపోయింది. జిల్లాలో ఈ ఏడాది 5 లక్షల టన్నుల తోతాపురి మామిడి దిగుబడి వచ్చినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. మరో రెండు వారాల్లో మామిడి సీజన్ ముగుస్తుండగా.. ఇప్పటికీ పల్ప్ పరిశ్రమల వద్ద అమ్మకానికి మామిడి ట్రాక్టర్లు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు, మామిడి కొనుగోలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే గతంలో ఎప్పుడూ లేనట్లు మామిడి రైతుకు ప్రోత్సాహక ధర కల్పించిన ప్రభుత్వం తమదని టిడిపి చెబుతోంది. అధికార విపక్షాల మధ్య మ్యాంగో వార్ పీక్స్ కు చేరుకుంటుండగా మద్దతు ధర విషయంలో మాత్రం మామిడి రైతులకు సమస్య గానే మిగిలింది.

# ఓర్వకల్లు కారిడార్ కు గ్రీన్ సిగ్నల్

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను సోమవారం ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది. ప్రభుత్వ కార్యదర్శి ఎన్. యువరాజ్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, మొత్తం భూమిలో 52 శాతం పారిశ్రామిక అవసరాలకు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఈ తుది మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలిపింది."ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఆమోదించిన విధంగా, లోని ఓర్వకల్ నోడ్‌కు సంబంధించిన 9,718.84 ఎకరాలతుది మాస్టర్ ప్లాన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా ప్రచురిస్తోంది" అని యువరాజ్ జీవోలో పేర్కొన్నారు. ఓర్వకల్ నోడ్‌లో పారిశ్రామిక అవసరాల కోసం మొదటి దశలో 1,424 ఎకరాలు, రెండో దశలో 3,594 ఎకరాలు, మూడో దశలో 5,017 ఎకరాలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన భూమిని రవాణా, నివాస, వాణిజ్య, ప్రభుత్వ, సెమీ–పబ్లిక్ ప్రాంతాలు, పబ్లిక్ యుటిలిటీలు, రోడ్లు, గ్రీన్ ఏరియాలు, వాటర్‌బాడీలు వంటి మౌలిక సదుపాయాల కోసం దాదాపు సమాన దశల్లో ఉపయోగించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉంటుంది. ఇది దేశంలోని మధ్య ప్రాంతాలను దక్షిణ ప్రాంతాలతో కలుపుతుంది.

## ఈనెల 15 16 సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## యువకుడి హత్య కేసులో జనసేన వినుత దంపతులు అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి



లేఖలో పేర్కొన్న జనసేన అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. చెన్నైలో జరిగిన హత్య కేసు వినూతపై నమోదు కావడంతో హై కమాండ్ చర్యలు చేపట్టింది .
చెన్నైలో చోటుచేసుకున్న యువకుడి హత్య కేసులో అరెస్ట్ అయిన జనసేన నేతలు ఎవరు?
జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోట వినుత మరియు ఆమె భర్త చంద్రబాబు ఈ హత్య కేసులో తమిళనాడు పోలీసులచే అరెస్ట్ చేయబడ్డారు.
హత్యకు గురైన యువకుడి వివరాలు ఏమిటి?
హత్యకు గురైన యువకుడు శ్రీకాళహస్తి మండలం బక్కిసంపాలెంకు చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు. అతడు గతంలో వినుత దంపతుల వద్ద డ్రైవర్‌గా పనిచేశారు.

## మళ్లీ సీనియర్లకు కాల్

-మొదటిపేజీ తరువాయి

అందరూ పట్టున్న వారే కావడంతో విపక్షాల విమర్శలకు దీటైన సమాధానం గణాంకాలతో చెప్పేవారు. అయితే ఇప్పుడున్న కొత్త మంత్రుల్లో కొందరు, సీనియర్ నేతలుగా ఉన్న మరికొందరు ఎందుకో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలకు ప్రాధాన్యత కలిగిన శాఖలను ఇచ్చినప్పటికీ వారు సరైన టైంలో సరైన రీతిలో స్పందించలేదన్న కొరవ చంద్రబాబు లో స్పష్టంగా కనపడుతుంది. అది ప్రతిపక్షానికి అడ్వాంటేజీగా మారుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. భయమా? లేక అవగాహన లోపమో? తెలియదు కానీ గత ఏడాది కాలంలో మంత్రివర్గంలో చాలా మంది మౌనంగానే ఉంటుండటం విపక్షానికి వరంగా మారింది. సవాల్ కు ప్రతి సవాళ్లు లేవు. అలాగే విపక్షం చేసే కౌంటర్లకు తిరిగి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో చంద్రబాబు మార్చేయాలన్న యోచనకు వచ్చినట్లు చెబుతున్నారు. మార్పు ఎప్పుడన్నది తెలియకపోయినా .. మార్పు గ్యారంటీ అన్న సంకేతాలు మాత్రం బలంగా నేతల్లోకి వెళ్లాయి. చంద్రబాబు హెచ్చరికల తర్వాత కుర్ర మంత్రులు కొంత కలవరపడి స్పందిస్తున్నా అప్పటికే ఇచ్చిన సమయం దాటి పోవడంతో పాటు ఈ బ్యాచ్ తో ముందుకు వెళితే వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టమేనని చంద్రబాబు అంచనాకు వచ్చారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అందుకే సీనియర్లను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకుని విపక్షాలకు ధీటుగా సమాధానం చెప్పడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో పెద్దోళ్లు మళ్లీ పంచెలు బిగించి పసుపు పార్టీలో యాక్టివ్ అవుతున్నట్లే కనిపిస్తుంది.

## జరా భద్రం...
## నకిలీ విజిలెన్స్ ఆఫీసర్స్...

**తిరుపతి :** తిరుపతి జిల్లాలో నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది. విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్.. కరప్షన్ ఆఫీసర్ టార్గెట్‌గా వ్యూహం పన్నారు. నలుగురు ముఠాగా ఏర్పడి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను టార్గెట్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎంచుకొని కథ నడిపించే ప్రయత్నం చేశారు. ఏలూరుకు చెందిన కాశి విశ్వేశ్వరయ్య, తిరుపతికి చెందిన నరేంద్ర తోపాటు తెలంగాణకు చెందిన సంతోష్, సంశుద్దీన్‌లు ఫేక్ విజిలెన్స్ అధికారులమంటూ ముఠాగా ఏర్పడి దందా కొనసాగించారు. ఇందులో భాగంగానే గాజుల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భూపతి అనే వీఆర్‌ఓను టార్గెట్ చేశారు. వడమాలపేట మండలం ఎస్వీపురం వీఆర్వోగా పనిచేస్తున్న భూపతిని బ్లాక్ మెయిల్ చేశారు. గాజుల మండలంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న భూపతి ఇంటికి వచ్చి హడావుడి చేసిన ముఠా రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఏసీబీకి రిపోర్టు పంపబోతున్నామని బెదిరించింది. అరెస్ట్ చేస్తున్నామంటూ తుపాకీతో బెదిరించారు. గత నెల 28న ఉదయం 6గంటలకే భూపతి ఇంటికి చేరుకున్న ముఠా.. అతడిపై బెదిరింపులకు పాల్పడింది. వచ్చింది అధికారులని నమ్మిన వీఆర్వో భూపతి అరెస్ట్ చేస్తారని భయపడి అడిగినంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే రూ .5 లక్షలు డిమాండ్ చేసిన గ్యాంగ్‌కు రూ.1.50 లక్షల నగదు ఇచ్చి పంపించాడు. మిగిలిన డబ్బు ఇచ్చేందుకు కొంత సమయం కావాలని కోరాడు. ఆ తర్వాత డబ్బు కోసం ముఠా సభ్యులు పదేపదే ఫోన్లు చేయడంతో భూపతికి అనుమానం వచ్చింది. ఈ మేరకు ఈ నెల 5న గాజులమండ్యం పోలీసులను ఆశ్రయించాడు. భూపతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ముఠాపై కన్నేశారు. కదలికలను కనిపెట్టారు. అసలు అధికారులు కాదని ఫేక్ టీంగా గుర్తించి.. తూకివాకం వద్ద నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 1.26 లక్షల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## తాడిపత్రిలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్

**అనంతపురం :** అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం తలారి చెరువు సమీపంలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం అధికారులు భూములను పరిశీలిస్తున్నారు. అనంతపురం జిల్లాలో అరటి ఉత్పత్తి నాణ్యతను పెంచడానికి, తాడిపత్రి ప్రాంతంలో అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, సారవంతమైన నేల, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుని అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. అరటి పరిశోధన కేంద్రాన్ని స్థాపించడానికి అనువైన భూమిని గుర్తించడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తాడిపత్రి మండలం తలారి చెరువు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆయనతో పాటు ఃబూఒ (భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్)ప్రతినిధి పరేష్ దేశాయ్, ఆర్అండ్‌డీ ప్రతినిధి జయప్రకాష్‌తోపాటుగా పలువురు అధికారులు ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ ప్రాంతంలో పంట ఉత్పత్తికి అవసరమైన సారవంతమైన నేల, నీటి వనరులు, రవాణా సౌకర్యాల గురించి కలెక్టర్ వినోద్ కుమార్ చెప్పారు. భారతదేశం అంతటా పంట విత్తనాల అభివృద్ధికి తోడ్పడటానికి, అరటి టిష్యూ కల్చర్ పరిశోధనపై ప్రత్యేక దృష్టి సారించడానికి, కేంద్ర ప్రభుత్వం కింద పనిచేసే ఃబూఒ ఆధ్వర్యంలో అరటి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. అనంతపురం జిల్లాలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు దీని కోసం ప్రతిపాదన పంపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి, కేంద్ర సంస్థ

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# సుపరి పాలన లో తొలి అడుగు.... ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జూలై, 12,స్వర్ణసాగరం

వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి పట్టణములోని 24వ వార్డ్, వరదరాజుల గుడి వీధి నందు పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ NDA కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్లఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడిసూపర్ సిక్స్ పథకాల హామీని



నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న కురుగొండ్లసీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న కురుగొండ్ల రామకృష్ణఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, పట్టణ మహిళ కమిటీ సభ్యులు,పట్టణ కమిటీ సభ్యులు, యువత, NDA కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారధ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మలాలా దినోత్సవం

జూలై 12 స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రూరల్ మండలం, దొడ్లమిట్ట గిరిజన కాలనీలో మలాలా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ: మలాలా – ఒక స్ఫూర్తి, ఒక ఉద్దేశం, ఒక దీక్ష: పాకిస్తాన్లో వెనుకబడిన ప్రాంతంలో జన్మించిన మలాలా, చిన్న వయసులోనే బాలికల విద్య కోసం పోరాటం చేశారు. ఆమె సాహసం, చొరవ మనందరికీ ఆదర్శం. బాలికల విద్య హక్కు కోసం పోరాటం: తాలిబాన్లు బాలికల విద్యను వ్యతిరేకించినప్పటికీ, 11 ఏళ్ల వయసులోనే మలాలా ధైర్యంగా బాలికల విద్యా హక్కు కోసం గళమెత్తారు. తాలిబాన్ల దాడి, మలాలా ధైర్యం: మలాలాపై తాలిబాన్లు జరిపిన కాల్పుల దాడిలో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స అనంతరం కోలుకున్న మలాలా మరింత ధైర్యంగా బాలికల హక్కుల కోసం, యుద్ధాల వ్యతిరేకంగా, మతోన్మాద వ్యతిరేకంగా పోరాడారు. నోబెల్ శాంతి బహుమతి: మలాలా కృషికి గుర్తింపుగా నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఐక్యరాజ్యసమితిలో మలాలా: ఐక్యరాజ్యసమితిలో బాలికల హక్కుల కోసం మలాలా పోరాటం చేశారు. జూలై 12 – మలాలా దినోత్సవం: మలాలా పుట్టినరోజును ఐక్యరాజ్యసమితి మలాలా దినోత్సవంగా ప్రకటించింది.



మలాలా నుండి స్ఫూర్తి: మలాలా ధైర్య సాహసాలు, మానవతా విలువలను మనం కొనసాగించాలి. బాలికల విద్యకు ప్రాధాన్యతనివ్వాలి.ఈ కార్యక్రమంలో బాలల సంఘం ప్రతినిధులు కుసుమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.బాలికల జీవితాన్ని మార్చే శక్తి విద్యకు ఉంది. బాలికల విద్యతోనే సమానత్వం, అభివృద్ధి సాధ్యం.

# మున్సిపాలిటీ అభివృద్దే ముఖ్య ధ్యేయం



## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 12

మున్సిపాలిటీ అభివృద్దే ముఖ్య ధ్యేయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం లాడే సాహెబ్ బజార్ బొడ్డు చావడి తీగలబజార్ తదితరులు ప్రాంతాలాల్లో ప్రజలు ఫిర్యాద్దుల మేరకు మున్సిపల్ కమిషనర్ % మున్సిపల్ సిబ్బందితో కలిసి చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించి ప్రజలు సమస్యలును అడిగి తెలుసుకోగా వార్డుల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుందని తెలుపగా ఆ ప్రాంతాలాల్లో మున్సిపల్ కార్మికులుచే జేసిబి ట్రాక్టర్ లతో చెత్తను శుభ్రం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.కనుక పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు.పారిశుధ్య కార్మికులు చెత్త సేకరణలో అలసత్వం వహించకుండా సక్రమంగా పని చేయాలని మున్సిపల్ కార్మికులకు హెచ్చరించారు.సిబ్బంది నిర్లక్ష్యం వీడి ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించాలని కార్మికులకు ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో మార్పు రావడం వలన సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్, సచివాలయం శానిటరీ సెక్రటరీలు రమణారెడ్డి ,లోకేష్ మేస్త్రి రత్తయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వాలిపోయిన అగ్రికల్చర్ ట్రాన్స్ఫార్మర్,



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం పరిధిలోని కొత్త కండ్రిగ – చిట్టత్తూరు గ్రామాల మధ్య వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకర స్థితికి చేరింది. ట్రాన్స్ఫార్మర్ దిమ్మ పూర్తిగా ఒక విద్యుత్ పోలుపై వాలిపోయి ఉంది. దీంతో ట్రాన్స్ఫార్మర్ కింద భాగంలో తూలిపోయే ప్రమాదం తీవ్రంగా ఏర్పడింది.స్థానికంగా వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న రైతులు, పశువులు ఈ ప్రాంతంలో నిత్యం వెళ్తుండటంతో ఎప్పటికప్పుడు ప్రమాదం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. ట్రాన్స్ఫార్మర్ నుండి వెళ్లే విద్యుత్ తీగలు బలహీనంగా కనిపిస్తున్నాయి.ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను స్పందించాలంటూ కోరుతున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి :టిక్కీ రాయల్

చిత్తూరు, స్వర్ణ సాగరం, జూలై 12



చిత్తూరు జిల్లాలో ఇంతవరకు ఒక్క ప్రభుత్వ యూనివర్సిటీ కూడా లేదు కాబట్టి సూటిగా సుత్తి లేకుండా చెప్తా ఉన్నాము వెంటనే చిత్తూరు జిల్లాకి యూనివర్సిటీని మంజూరు చేసి యూనివర్సిటీని స్థాపించాలని కాంగ్రెస్ పార్టీ గట్టిగా డిమాండ్ చేస్తూ ఉందని, ఈ డిమాండ్ లో ప్రతి ఒక్క చిత్తూరు జిల్లా పౌరులు చేతులు కలపాలని యూనివర్సిటీని చిత్తూరు కి తీసుకొచ్చే వరకు పోరాడాతామని తెలియజేశారు.. చిత్తూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టిక్కీ రాయల్

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# శ్రీకాళహస్తి ముక్కంటి సేవలో ఎస్వి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ కె. స్వాతి కుటుంబ సభ్యులు



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి,

ప్రముఖ శైవపుణ్యక్షేత్రమైన శ్రీ వాయులింగేశ్వర స్వామి దర్శనార్థం, బెంగళూరు నుండి వచ్చిన ఎస్ వి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ శ్రీమతి కె. స్వాతి గారు తన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో స్వామి వారి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారి కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు నిర్వహించగా, వారు రాహు–కేతు శాంతి పూజలు, విశేష ఆర్చనలు వంటి సేవల్లో పాల్గొన్నారు. స్వామి–అమ్మవార్ల దర్శనంతో ఆధ్యాత్మికానందాన్ని పొందిన వారు, అనంతరం ఆలయ అధికారులచే శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలతో ఘనంగా సత్కరించబడ్డారు.కార్యక్రమాన్ని దేవస్థాన సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీమతి కె. స్వాతి మాట్లాడుతూ,ం "ఇంత భక్తి శ్రద్ధలతో మాకు సహకరించి, ఈ పవిత్రక్షేత్రంలో స్వామివారి సేవ చేయగల అవకాశాన్ని కల్పించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. మా ఎస్ వి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం మా సేవా ధ్యేయం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కే రాము, కత్తి రవి, సాయి తదితరులు పాల్గొని, అతిథులకు హార్దిక స్వాగతం పలికారు.

# కట్టే బోయిన నాగలక్ష్మి పార్థివదేహానికి వైఎస్ఆర్సిపి నేతల నివాళులు



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టం బేడు మండలానికి చెందిన బోనుపల్లి గ్రామంలో కట్టే బోయిన నాగలక్ష్మి కన్నుమూయడం పట్ల వైఎస్ఆర్సిపి నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు సూచనలతో శనివారం పలువురు పార్టీ నాయకులు మృతురాలి కుటుంబానికి పరామర్శ పలికారు.

మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, పార్టీ ఉపాధ్యక్షుడు గంగయ్య మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని శోకాన్ని వ్యక్తం చేశారు.

# పంటకాల్వలకు కరకట్ట కాల్వలకు అడ్డంగా కట్టలు కట్టి తూములు నిర్మాణం వెంటనే పూర్తి చెయ్యాలి



## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శిశెట్టివెంకన్న

స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 12

డోర్నకల్ మండలంలోని పెరమాండ్లసంకీస రాముని చెరువు గచ్చుబంధం పనులను తెలంగాణ రైతు సంఘం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం రైతుసంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న,సీపీఎం మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, సందర్శించారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన గచ్చుబంధం రాముని తూము కరకట్ట పూర్తిగా కొట్టుకుపోయి సుమారు 150 ఎకరాల భూముల పంటలు 20, ఏకరాలలో పంట పొలాలో ఇసుక మేట వేశాయన్నారు. అసంపూర్తిగా ఐబి అధికారులు వేసిన ఎస్టిమేట్ వలన 13లక్షలు శాంక్షన్ అయ్యాయన్నారు. అందువలన 120 పిట్ల కరకట్టా, రెండు కాల్వలకు అడ్డంగా తూముకట్టలకు మరో 25లక్షలు కావాల్సి ఉందన్నరు. అట్టి కరకట్టా తూములకు అడ్డకట్టలు నిర్మించకపోతే రైతుల పొలాలు దెబ్బతినే అవకాశముందన్నారు.13, లక్షలతో నిర్మించిన పని కూడ వృధా అయ్యే అవకాశముందని తెలిపారు. వెంటనే ఎంపీ ల్యాండ్ నిధులు లేదా ఎం.ఎల్.ఏ గ్రాంట్స్ నుండి 25 లక్షల నిధులను కేటాయించి బంధం కరకట్ట కాల్వలను పూర్తి చెయ్యలని డిమాండ్ చేశారు. లేని ఎడల అ చెరువు కింద రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని అన్నారు.ఈ సందర్శనలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బ వెంకటరెడ్డి, గ్రామ సీపీఎం పార్టీ కార్యదర్శి గుండు రవి, రైతు నాయయకులు రామగాని మారు కాండయ్య, రైతులు షేక్ కాశిం,సిరబోయిన శ్రీను, కాంట్రాక్టర్ గుగులోత్ రాజపుత్, తదితరులు ఉన్నారు

# పాటూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ చింత మౌనికకు ఘనసన్మానం...



మాజీ ఎంపిటిసి సభ్యులు అత్తిన వెంకోజీరావు...

కోవూరు , స్వర్ణ సాగరం జూలై 12:

పాటూరు గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా విశిష్ట సేవలు అందించిన చింత మౌనికకు గ్రామంలోని తూర్పు పల్లిపాలెం రైతులుఘనంగా సన్మానం చేశారు. బదిలీపై వెళ్లిన సందర్భంగా శనివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అత్తిన వెంకోజీరావు ఆమె సేవలను ప్రశంసించారు."రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, మద్దతు అందించడంలో మౌనిక పాత్ర ఆదర్శనీయం," అని పేర్కొన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించడంలో ఆమె ముందుండారని, గ్రామ అభివృద్ధికి ఆమె సేవలు ఎంతో దోహదపడ్డాయని కొనియాడారు.మౌనిక తన విధుల్లో భాగంగా ప్రభుత్వ సహాయాన్ని దాదాపు 100 శాతం మంది రైతులకు చేరేలా కృషి చేశారు. ధాన్యం అమ్మకాల సమయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా పత్రాలు సమకూర్చడం, ఆన్లైన్లో విజయవంతంగా పేమెంట్లు వచ్చేలా చేయడం వంటి సేవలు అందించారని వివరించారు.ఈ కార్యక్రమంలో గండవరపు సుబ్రహ్మణ్యం, కరకంబాకం వెంకటేశ్వర్లు, మేనాటి బాలకృష్ణ, గండవరపు వెంకట రమణయ్య, బొత్తి సుబ్బారావు, నెడలూరు భాస్కర్ రెడ్డి, పాకం ప్రసన్న, గండవరపు రవి, గోపాలు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు కులము మతం లేదు.... అడిషనల్ డి ఎం హెచ్ ఓ ఖాదర్ వలీ.



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 12

సేవకుకులము మతము లేదని నెల్లూరు అడిషనల్ డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. శుక్రవారం కొండాయపాలెం ఆ బైండిగు హెూప్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ నిర్మల్ కుమార్ కులమతాలకతీతంగా4 సంవత్సరాలనుంచి ప్రతినెల 300 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు విలువైన న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వంతోపాటు దాతలు కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ పబ్లిక్ రిలేషన్ ఆఫ్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లతోపాటు తమ సంస్థ పేదలకు అవసరమైన తోపుడు బండ్లు స్వయం ఉపాధికి కావాల్సిన సహకారం అందిస్తున్నామన్నారు. యువతను మత్తు మందులకు దూరం చేసేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండివచ్చిన వారికి న్యూట్రిషన్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వోదయకళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిని.జర్నలిస్టు జయప్రకాష్.క్రాంతి కుమార్. నిఖిల్. అన్నమయ్య. బాబు తదితరులు పాల్గొన్నారు

# ఏడుకొండలు పార్థివ దేహాన్ని మోసిన టీడీపీ మండల అధ్యక్షులు



పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 12.

మండలంలోని పెన్నేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ టీడీపీ నాయకుడు కోవూరు ఏడుకొండలు (47) పార్థివ దేహాన్ని శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచు కృష్ణయ్య బంధువులతో కలిసి మోశారు. ఏడుకొండలు శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య టీడీపీ నాయకులతో కలసి మృతుని నివాసానికి చేరుకొని బంధువులతో కలిసి అంత్యక్రియలు ముగిసే వరకు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి విధేయుడుగా ఉన్న ఏడుకొండలు ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాలి రమేష్ నాయుడు, గోగుతట్టు మురళి, ఆనంద్, కృష్ణ, అశోక్, తేజ మీద ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలపై నిలదీయండి. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు










కనిగిరి స్వర్ణ సాగరం జూలై 12

ఎన్నికల హామీలు అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో సుపరిపాలన పేరుతో గ్రామాల్లో తిరుగుతున్న కూటమినేతలను పార్టీ శ్రేణులు ,ప్రజలు, ఎన్నికల హామీలు ఎందుకు అమలుచేయలేదో నిలదీయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు.శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి ,జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు కె కె రాజు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో )సంబంధించిన క్యూ ఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ తో పాటు మరో 143 హామీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి ఏడాదైనా వాటిని అమలు చేయకుండా ప్రజలను తీవ్ర మోసం చేస్తున్నారని కదిరి బాబురావు విమర్శించారు. సుపరిపాలన పేరుతో గ్రామాలకు వచ్చే టీడీపీ నేతలను యువకులకు నిరుద్యోగ భృతి ,ఉపాధి అవకాశాలు ఎక్కడా అని ,మహిళలకు ఉచిత బస్సు ,ఆడబిడ్డ నిధి ,విద్యార్థుల తల్లులు తల్లికి వందనం బిడ్డలందరికి ఎందుకు ఇవ్వలేదో ,రైతులకు అన్నదాత సుఖీభవ ఎందుకు ఇవ్వలేదో నిలదీయాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసి ప్రజల మన్నలు పొందిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

# సమయపాలన లేని వృత్తి జర్నలిజం

## సమాజ సేవలో జర్నలిస్టులు ఎమ్మెల్యే బొండా ఉమ

నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 12



సమయపాలన లేని వృత్తి జర్నలిజం అని, నిద్రాహారాలు మానేసి ప్రజాసేవలో నిమగ్నమైన జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లబ్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోండా ఉమ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఎన్నో హాస్పిటల్స్ ఉన్నప్పటికీ బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ కి ఒక ప్రత్యేకత ఉందన్నారు. కోట్లాది రూపాయల విలువైన పరికరాలు ఉన్న ఈ హాస్పటల్లో ఆదాయ ఆర్జన లో కాకుండా సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. గతంలో క్యాన్సర్ మహమ్మారి కారణంగా ఎన్నో మరణాలు సంభవించేవన్నారు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ కి ఎన్నో రకాల టెస్టులు, ఔషధాలు వచ్చాయని తెలిపారు. శరీరంలో వచ్చే లక్షణాలను బట్టి ఏ అవయవంలో అసాధారణ రీతిలోలో లక్షణం కనిపిస్తుందో దానిని నిర్ధారించడం జరుగుతు ందన్నారు. మిగతా హాస్పిటల్ కన్నా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సేవా తత్పరత చాటుకుంటు ందన్నారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా ఇప్పుడు ప్రెస్ క్లబ్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరగడం సంతోషకరమన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 140 రకాల వ్యాధులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు సెంట్రల్ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఉన్న దృష్ట్యా దాని అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రవణ కుమారి మాట్లాడుతూ లైఫ్ స్టైల్ కు అనుగుణముగా రోజు రోజుకి క్యాన్సర్ వ్యాధి పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ క్యాన్సర్ నిర్ధారణ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రాథమికంగానే రోగ నిర్ధారణ జరిగితే క్యాన్సర్ ను నియంత్రించవచ్చని ఆమె తెలిపారు. పాఠశాలలో, కాలేజీలో విద్యాపరంగా క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కల్పించేలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ శిబిరంలో మమోగ్రాఫ్, గర్భాశయ స్కానింగ్ , పాప్స్మియర్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, యూనియన్ సీనియర్ నాయకులు, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్దన్ ,ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా ర వి, కార్యదర్శి

దారం వెంకటేశ్వరరావు ,సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో విశేషంగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని వివిధ పరీక్షలు చేయించుకున్నారు.

# పెంచలకోన క్షేత్రం నందు శ్రీ స్వామి వారికి అభిషేక కళ్యాణోత్సవం

వెంకటగిరి, జూలై:12, స్వర్ణసాగరం





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4.00 శ్రీ స్వామి వారికి అభిషేకం,గం.10.30. కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం,మరియు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గారి ప్రత్యక్ష పర్యవేక్షనలో నిర్వహించడమైనది మరియు శ్రీ స్వామివారి నిత్యాన్నదాన పథకమునకు నెల్లూరు వాస్తవ్యులు కీ.ఎ.శే మాడల. జానకిరామ్ గారి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని మాడల. సూర్యవతి గారిచే రూ.2,00,232/ – ( అక్షరముల రెండు లక్షల రెండువందల ముప్పై రెండు మాత్రమే) నిత్య అన్నదాన పథకమునకు అందజేయడం జరిగినది

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణియం

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 12



కాంగ్రెస్ సర్కార్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్ అన్నారు.శనివారం డోర్నకల్ పట్టణంలోని గాంధీ కూడలిలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మాత్రులు భట్టి విక్రమార్క, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్లడా నికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు శీలం శ్రీనివాస్, మాధ శ్రీనివాస్,ఎస్ వెంకటేశ్వర్లు, రెడ్డబోయిన శంకర్,సొడం మహేష్, ఏపూరి రమణయ్య,తర చంద్,మామిడి నాగరాజు,సుశీల్ కుమార్ జైన్, నాని యాదవ్,ఫరిద్, మున్నా, ప్రవీణ్,వీర భద్రం,వేంకన్న, అశ్వక్, పవన్,నరేష్,తదితరులు ఉన్నారు

# దొడ్డ నారాయణరావు మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు పేద ప్రజలకు తీరని లోటు





## పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 12

కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు పేద ప్రజలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.అనారోగ్య కారణాలతో శనివారం అమరులైన కామ్రేడ్ దొడ్డ నారాయణరావు భౌతిక కాయాన్ని గరిడేపల్లి మండల సిపిఐ పార్టీ నాయకులు సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా ఉద్యమాలలోతుపాకీ చేత పట్టుకొని పేద ప్రజల పక్షాన పోరాటం చేసి,అజ్ఞాత జీవితం గడటమే కాకుండా జైలు జీవితాన్ని కూడా గడిపిన చరిత్ర ఆయనదని అన్నారు.పేద ప్రజలకు ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను పంచి పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొని చిలుకూరు గ్రామ సర్పంచ్ గా,ఎంపీపీగా, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా,జిల్లా కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గా అనేక పదవులను అలంకరించి పేద ప్రజలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య మండల సిపిఐ కార్యవర్గ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి,ఎడ్ల అంజి రెడ్డి,ప్రతాని,సైదులు,తిరగమల్ల కిరణ్,కట్ట అశోక్ పగడాల శీను కుందూరు వెంకట్ రెడ్డి పోకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి జనరల్ సెక్రటరీగా సెల్వం



... మేడం నమ్మకాన్ని వమ్ము చేయను..?

చిత్తూరు (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం (జూలై 12)

చిత్తూరు జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీగా గుడిపాల మండలానికి చెందిన సెల్వం ను ఏపి పి సి సి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నియమిస్తూ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్ చిత్తూరు నగర అధ్యక్షులు టిక్కీరాయిలు, జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు రామ్ భూపాల్ రెడ్డి కలిసి సెల్వంకు ఉత్తర్వపత్రం అందించారు. ఈ సందర్భంగా సెలవు మాట్లాడుతూ ఈ పదవి కట్టబెట్టడంపై స్పందించారు.మేడం నా పైన ఉంచుకున్న నమ్మకాన్ని ,పార్టీ శ్రేయస్సును వమ్ము చేయనన్నారు. అలాగే నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలను నియమించ డానికి శాయసత్తులు కృషి చేస్తానన్నారు. జిల్లాలో పార్టీ పునర్ వైభవం కోసం తన వంతు పాత్ర పోషించి, స్థానిక ఎన్నికల్లోగా పార్టీ అభ్యర్థులు నిలబెట్టడానికి తన వంతు పాత్ర కచ్చితంగా ఉంటుందన్నారు.

# విజయవంతంగా టిడిపి సుపరిపాలన కార్యక్రమం



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలో సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్( ఇన్చార్జి) కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు అధ్యక్షతన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం స్థానిక నాయకుల సహకారంతో విజయవంతంగా కొనసాగింది.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మావులూరుకు జన్మదిన శుభాకాంక్షలు

మాజీఎమ్మెల్యే తో పాటు పలువురు వైకాపా నేతల శుభాశీస్సులు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 12



జొన్నవాడదేవస్థానం చైర్మన్, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి జన్మదిన సందర్భంగా శనివారంమాజీ మంత్రివర్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారు, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావుకోవూరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి , వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి మావులూరుకు పుష్పగుచ్చాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు

# మా ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత మీకు లేదు.. ఎంపీటీసీ గరికపాటి రాజా..

కొడవలూరు, స్వర్ణ సాగరం జూలై 12 :



మండల కేంద్రంలోని షాదీ మంజిల్ నందు టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి. ఈ సందర్భంగా ఎంపీటీసీ రాజా మాట్లాడుతూ విపిఆర్ దంపతులను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి వైసిపి నాయకులకు లేదని వ్యాఖ్యానించారు. స్థానిక ఎమ్మెల్యే గొడవలకు దూరంగా ఉండాలని ఎన్నికల ముందే ఇచ్చిన ఆదేశానుసారం కోవూరు నియోజకవర్గ నాయకులు పాటిస్తున్నామని వెల్లడించారు. స్థానిక రాజుపాలెం సంబంధించిన నాయకుడు వీరి చలపతిరావు మాటలు మార్చుకోవాలి అన్నారు, ఇలాంటి వాక్యాలు మరల చేసినట్లయితే తీవ్ర పరిణామాలకు గురవుతరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, బద్దిపూడి సూర్య, కోవూరు వెంకీ, పండి శ్రీనివాసులు, నక్క రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు ప్రభాకర్ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియామకం

పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 12



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏ పి సి సి శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి గారు ఏఐసీసీ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ఇన్చార్జి శ్రీ మాణిక్య ఠాగూర్ గారు ఏఐసిసి కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా మన ప్రాంతానికి చెందిన పూతలపట్టు ప్రభాకర్ అని నియమించడం జరిగినది ఈ పదవి రావడానికి నా కాంగ్రెస్ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కాంగ్రెస్ పార్టీని గడపగడపకు తీసుకునిపోతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి పూర్వ నాయకులను నేటి యువతరాన్ని ఆహ్వానిస్తూ కష్టపడుతున్నందుకు ఈరోజు పూతలపట్టు ప్రభాకర్ ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ అధికార ప్రతినిధిగా నిర్మించడం ప్రజలంతా కూడా హర్షిస్తున్నారు కాంగ్రెస్ పెద్దలైనటువంటి శ్రీ జంగా గౌతం మరియు డాక్టర్ చింతామోహన్ గారు మరియు శ్రీ పోటుగాడు భాస్కర్ గారు మరియు శ్రీ వేణుగోపాల్ రెడ్డి గారు మరియు మిగిలిన పెద్దలందరూ కూడా బాధ్యతలు అప్పగించారు ఈ బాధ్యతను ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాల కన్నా పూతలపట్టు ప్రభాకర్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతలను నేను శిరసవంచి కాంగ్రెస్ సిద్ధాంతాలను కాంగ్రెస్ అభివృద్ధిని కాంగ్రెస్ ఈ దేశాన్ని తీసుకుని చిన్న స్వతంత్రాన్ని కాంగ్రెస్ ఈ దేశానికి తీసుకుని వచ్చిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ఈ దేశాన్ని తీసుకున్నటువంటి గొప్ప పరిపాలన విధానాన్ని కాంగ్రెస్ విద్య వైద్య రంగాల్లో తీసుకున్న గొప్ప సంస్కరణను పేదరికం నిర్మూలన కోసం తీసుకొని వచ్చినటువంటి అనేక పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రతి ఇంటికి సౌభాగ్యం అని తెలియజేసే తెలియజేసే దానికి నా వంతు కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సమస్యల పైన పోరాటం చేస్తానని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను

# గణనాధుని సేవలో గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి

కాణిపాకం, జులై 12 స్వర్ణసాగరం :



గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి , కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్లు వాసు, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎం.ఎల్.ఎ మురళీమోహన్

కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు

ఐరాల , జులై 12 స్వర్ణ సాగరం :



ఐరాల మండలం, కామినేని పల్లె పంచాయతీ, చిన్నవెంకట ంపల్లెకు గ్రామానికి చెందిన భానుప్ర పకాష్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అందజేశారు. శనివారం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే మురళీమోహన్ కార్యాలయంలో చిన్నవెంకటంపల్లె గ్రామానికి చెందిన లబ్ధిదారుడు భానుప్రకాష్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 3,12,790 చెక్కును ఎమ్మెల్యే మురళీమోహన్ అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కు అందుకున్న భానుప్రకాష్ రెడ్డి సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, కాణిపాకం మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, నాగేశ్వరరావు, గిరింధర్ నాధ్, తులసీ రామ్ లు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి



## డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి .రాజేష్ కుమార్

ఐరాల, జులై 12 స్వర్ణ సాగరం :

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి .రాజేష్ కుమార్. ఐరాల శనివారం స్వచ్ఛ ప్రఖ్యాడా కార్యక్రమం లో భాగంగా ఐరాల గ్రామ సచివాలయం ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఐరాల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఐరాల సెక్షన్ లోని గ్రామ సచివాలయం నందు నూరు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐరాల పంచాయతీ సెక్రెటరీ గిరిబాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ ఎం పి టి సి దయానందమందడి, గ్రామపంచాయతీ ప్రధాన కార్యదర్శి డి. రాము రెడ్డి, గ్రామపంచాయతీ ఇన్చార్జి పి. కిషోర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎన్. గణేష్ బాబు, కే .,లావణ్య, పి. పద్మావతి, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ఐరాల , జులై 12 స్వర్ణ సాగరం:

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక. ఐరాల మండలం ఎం. పై పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు1991 మరియు 1992 సంవత్సరం స్కూల్లో చదువుకున్న విద్యార్థులు శనివారం కలుసుకొని వారు చదివిన స్కూల్ రూములను పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని, అప్పటి ఆటల పోటీలను గెలుపొందిన వాటిని గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తం చేశారు, స్కూల్లో ఉన్న సరస్వతి తల్లి వద్ద అందరూ ప్రేమతో నిలబడి గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు జ్ఞాపకాలను మెమరీ వేసుకోవడానికి అని తెలిపారు.

# కోట వీధిలో డ్రైనేజీ కాలువకు భూమి పూజ



నాగలాపురం -స్వర్ణ సాగరం జూలై 12:

నాగలాపురం పట్టణంలోని కోటవీధికి డ్రైనేజీ కాలువ నిర్మించడానికి నాగలాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా,వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నదొరై మాట్లాడుతూ 15 ఫైనాన్స్ నిధులతో రూ మూడున్నర లక్ష డ్రైనేజ్ కాలవను నిర్మించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సునీత,వార్డ్ నెంబర్ చిరంజీవి, ప్రకాష్,గౌతమ్,వైఎస్ఆర్సిపి నాయకులు అలగేషన్,శంకర్,కులశేఖర్ పాల్గొన్నారు..

# విద్య ద్వారా బాలికలు సాధికారత సాధించవచ్చు





## - మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 12

విద్య ద్వారా బాలికలు సాధికారత సాధించవచ్చునని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం మలాలా దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో బాలికల విద్య కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్య బాలికలకు జ్ఞానం, నైపుణ్యాలు మరియు నమ్మకాన్ని అందిస్తుందని ఇది మెరుగైన జీవన అవకాశాలను పొందడానికి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మరియు వారు సమాజాలలో చురుకుగా పాల్గొనడానికి వీలు కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలికల విద్య కోసం పోరాడిన మలాలా యూసఫ్జాయ్ స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని మరియు ఆమె చేసిన కృషిని వివరించారు.బంగారు బాల్యం కార్యక్రమంలో విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కలిగించారు.కార్యక్రమం లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రకుమారి, ఐ సి డి ఎస్ బ్లాక్ కోఆర్డినేటర్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యాముల్ గెర్షోమ్,బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి సమస్యలు పరిష్కరించండి



చిత్తూరు,స్వర్ణ సాగరం, జులై 12

పాకాల మండలం, ఇరంగారిపల్లె పంచాయితీ, తలారిపల్లె గ్రామంలో రోజు రోజుకు డ్రైనేజి సమస్యలు అధికమవుతున్న అధికారులకు పదే పదే తెలియ పరిచినా గ్రామంలో ప్రజల ఆరోగ్యం తో ఆటలాడుతున్న అధికారులు. ప్రజలు ఏమైపోతే మాకేమన్నట్టు పట్టించుకోని పరిస్థితి. ఈ సమస్య ఇలాగే కొనసాగితే బహుజన్ సమాజ్ పార్టీ మండల కమిటీ అధ్యవర్యంలో ఎంపీడీఓ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపడుతామని ఒక కార్యక్రమంలో తెలియజేశారు.బహుజన్ సమాజ్ పార్టీ చంద్రగిరి అసెంబ్లీ అధ్యక్షులు పాముల జయదేవ్.

# బంగారుపాళ్యం మండల సింగల్ విండో చైర్మన్ గా హేమచంద్రనాయుడు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 12.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం చంద్రశేఖరపురం సింగిల్ విండో చైర్మన్ గా తగ్గువారిపల్లి పంచాయతీ కి చెందిన బెజవాడ హేమచంద్ర నాయుడు రెండవసారి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆదివారం మండలంలోని టిడిపి యువత ఆధ్వర్యంలో స్థానిక ఉప సర్పంచ్ బెజవాడ లోకనాథ నాయుడు,హేమ చంద్రనాయుడు లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో 14 వార్డ్ మెంబరు షబ్బీర్,మండల టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రటరీ మహేష్,టీడీపీ యువతఉదయ్ సాయి, ఉమాపతి,ఇందిరమ్మ కాలనీ విజయ్,జనసేన శేషపురం వంశీ,భరత్ జల్లా,ముబారక్,వినీత్‌సోము, గిరి,మదన్,దిన, బ్రది,నంద కిషోర్,శివ,కేశవ,భాషపాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లుప్రయాణికులతో మర్యాదగా, మానవత్వంతో వ్యవహరించాలి సిఐ కృష్ణమోహన్

పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 12




శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు సిఐ కృష్ణ మోహన ఆటో డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ వేగం పరిమితి పాటించాలి.రద్దీ ప్రాంతాలలో నిదానంగా, నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి.రాత్రి వేళల్లో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి.హెడ్‌లైట్స్ సరిగా ఉండాలి, ప్రమాదం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఆటో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మరియు లైసెన్స్ తగినవిగా ఉండాలి. సిగ్నల్స్ మరియు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.. ప్రయాణికుల నుండి ఎక్కువ డబ్బు వసూలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు

# కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ఎలా ప్రకటించుకుంటుంది కాంగ్రెస్

పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 12




పూతలపట్టు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పూతలపట్టు కోఆర్డినేటర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో పూతలపట్టు ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని వాళ్లకు వాళ్ళ డబ్బా కొట్టుకోవడం సరికాదని నాలుగున్నర సంవత్సరాల తర్వాత ప్రజలు ఇది మంచి ప్రభుత్వ మా కాద అని నిర్ణయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వెంకటేసులు ఓబీసీ నాయకుడు దొరస్వామి జిల్లా మహిళా నాయకులు అంబికాగౌడ్ కుమారి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అభిమానులు కార్యకర్తల ఆధ్వర్యంలో "మావులూరు" జన్మదిన వేడుకలు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 12



నరసాపురంలో మావులూరు జన్మదిన వేడుకలు ఇందుకూరుపేట మండలం నరసాపురం గ్రామంలో శనివారం జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మరియు మండల వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు కార్యకర్తలు వైభవంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమ నేత జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మండలంలో వైకాపా ఆయన ఆధ్వర్యంలో బలోపేతం చెందాలని కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2029లో తిరిగి మావులూరు నాయకత్వంలో విజయ బావుటా ఎగరవేయగలదన్న అభిప్రాయాన్ని కార్యకర్తలు అభిమానులు వ్యక్తం చేశారు మండలంలోని నరసాపురం గ్రామంలో శనివారం జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మరియు మండల వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు కార్యకర్తలు ఉత్సాహంతో వైభవంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమ నేత జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మండలంలో వైకాపా ఆయన ఆధ్వర్యంలో బలోపేతం చెందాలని కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2029లో తిరిగి వైకాపామావులూరు నాయకత్వంలో విజయ బావుటా ఎగరవేయగలదన్న అభిప్రాయాన్ని కార్యకర్తలు అభిమానులు వ్యక్తం చేశారు.

# సాంకేతిక విద్య సేవలకు గాను..

## హానరరి డాక్టరేట్ అందుకున్న యుగంధర్

న్యూఢిల్లీ (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం (జూలై 12)



సాంకేతిక విద్యా శిక్షణ విభాగంలో కృషి చేసినందుకు "మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఏపీ మాల వెల్ఫేర్ కు ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, గంగాధర నెల్లూరు జనసేన పార్టీ ఇంచార్జ్ పొన్న యుగంధర్ హానరరి బ్లాక్ రేట్ అవార్డున అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం శనివారం న్యూఢిల్లీలోని హర్యానా రాష్ట్రం, ఫరీదాబాద్ లో నిర్వహించిన డాక్టర్ హానరరి ప్రధానోత్సవ కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్న యుగంధర్ పాల్గొని డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా పొన్న యుగంధరకు డాక్టరేట్ అవార్డు రావడంపై నియోజకవర్గ జనసైనిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హర్షం వ్యక్తం చేశారు.

# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి మండలాధ్యక్షులు

## కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.

చిత్తూరు, స్వర్ణ సాగరం,జూలై 12



చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును, శనివారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్.., కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సారథులను చిత్తూరు ఎంపీకి పరిచయం చేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.., బంగారు పాళ్యం మండలాధ్యక్షుడు ధరణి, తవణంపల్లి మండలాధ్యక్షులు వెంకటేష్ చౌదరి,ఐరాల మండలాధ్యక్షులు హరి బాబు నాయుడులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పనిచేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.అనంతరం కొత్త మండలాధ్యక్షులు ఎంపీ, ఎమ్మెల్యేలను దుశ్శాలువా, గజమాలతో సత్కరించారు.పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని ప్రసాదరావుకు విజ్ఞప్తి చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే.పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు విజ్ఞప్తి చేశారు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్. కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు సానుకూలంగా స్పందించారు. పూతలపట్టు అభ్యున్నతికి తన సహాయ సహకారాలు అందించేందుకు వెనకాడబోనని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి భరోసానిచ్చారు. చిత్తూరు ఎంపీని కలిసిన వారిలో పోల్ మేనేజ్మెంట్ కో–ఆర్డినేటర్ గిరిధర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి బాబు రావు,సురేంద్ర నాయుడు, దేవాజీ,దాము,అర్జున,జ్ఞాను చౌదరి,ధరణి,మాధవరావు,కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది పాలన ఎంతో భేష్

## ఇన్నమాల అనూక్

కోట స్వర్ణసాగరం జూలై 12



కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన ఎంతో భేష్ అని ఇన్నమాల అను పేర్కొన్నారు. శనివారం కొత్తపట్నం పంచాయతీ, గోవిందపల్లి గ్రామంలో గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో,కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను,అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఇన్నమాల అనోక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ఏడాది పురస్కరించుకొని రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు.ఏడాదిలో సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా,ప్రతి ఇంటికి వెళ్లి,తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందింది,ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలలో తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం,యువతకు వంటి పథకాలు అమలు చేయడంతో పాటు,ఉద్యోగ అవకాశాల్లో 16,347 డీఎస్సీ పోస్టులు,నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ పెట్టిన ఘనత విజినరీ నాయకుడు చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు.మత్స్యకారులు వేట నిషేధ సమయంలో వారికి 20000 రూపాయలు ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం మన తెలుగుదేశం ప్రభుత్వమని,హామీల్లో భాగంగానే ఆగస్టు 15 నుంచి స్త్రీలకు ఫ్రీ బస్సు మొదలవుతుందని అదేవిధంగా ప్రతి రైతులకు వారి అకౌంట్లో 20000 రూపాయలు వేసే కార్యక్రమం కూడా జరుగుతోందన్నారు.నిరుపేదలు రోజు కూలికిపోయి 300 నుంచి 500 సంపాదిస్తే దానిలో భోజనం ఖర్చు 100 అవుతుండేది మిగిలిన డబ్బులతో వారి కుటుంబం నడిచేది కష్టంగా ఉండేది.వారికోసం మన ముఖ్యమంత్రి అన్న క్యాంటీన్లు పెట్టి పేదల ఆకలి తీరుస్తున్నారని తెలిపారు.ఇంతకుముందు వైసిపి పరిపాలనలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు ఉండేవి ప్రయాణం చేయడానికి భయపడేవారు, ఇప్పుడు ఎక్కడ చూసినా గుంతల రహిత రోడ్లుగా చేస్తున్న ప్రభుత్వం మన తెలుగుదేశం ప్రభుత్వ మనిఏడాది పాలనలోనే 90% ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ,ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు చేసిన మన ముఖ్యమంత్రి ఇక రాబోయే నాలుగు సంవత్సరాల్లో మన రాష్ట్రానికి ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తారని,మన ఆంధ్ర రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతారని ఆశాభవం వ్యక్తం చేశారు.కోట మండల అధ్యక్షులు గౌరవనీయులు పలగాటి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో కొత్తపట్నం పంచాయతీలో,కోట మండలంలో తమ వంతుగా ఏ కార్యక్రమం చేయాల్సి వచ్చినా ఆయన ఆదేశిస్తే తూచా తప్పకుండా అమలు చేస్తామని ఆయన అడుగు జాడల్లో నడుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు,33వ యూనిట్ ఇంచార్జ్ తిరుమూరు మురళి, కొత్తపట్నం పంచాయతీ ప్రధాన కార్యదర్శి,బీసీ నాయకులు చెన్నపట్నం శీనయ్య,కోట మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కావలి అనోక్,కొత్తపట్నం పంచాయతీ జనసేన నాయకులు కావలి చిరంజీవి,164 వ బూత్ కన్వీనర్ నెల్లిపూడి వెంకట కృష్ణయ్య , గోవిందపల్లి పెద్దలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పూతలపట్టు నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తా..?

## ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు

పూతలపట్టు (శ్రీ రంగరాజపురం) స్వర్ణసాగరం (జూలై 12)



పూతలపట్టు నియోజకవర్గం అభివృద్ధికి ఎంపీ నిధులు ద్వారా సహకరిస్తానని, ప్రజలు శ్రేయస్సుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఎంపీని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ నియోజకవర్గ తోడ్పాటునందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు తవణంపల్లి అధ్యక్షుడు వెంకటేష్ చౌదరి, బంగారుపాలెం అధ్యక్షుడు ఎన్ పి ధరణి ,ఐరాల అధ్యక్షుడు గంగారపు హరిబాబు, సీనియర్ నాయకులు ఉప్పలపాటి బాబురావు, సురేంద్ర నాయుడు , దేవాజీ ,దాము, అర్జున ,జ్ఞాను చౌదరి ,ధరణి, మాధవరావు ,కృష్ణమూర్తి ,తదితర నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.చిత్తూర్ పార్లమెంట్ సభ్యులు గౌ.శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారిని నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలసిన పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీ మోహన్ గారు, ఎంపీ గారు మరియు ఎమ్మెల్యే గారు నియోజకవర్గ అభివృద్ధి పై చర్చించారు ఈ కార్యక్రమంలో నాయకులు పోల్ మేనేజ్మెంట్ కో–ఆర్డినేటర్ గిరిధర్ బాబు, తవణంపల్లి అధ్యక్షుడు వెంకటేష్ చౌదరి,బంగారుపాళ్యం అధ్యక్షుడు ఎన్పీ ధరణి,ఐరాల అధ్యక్షుడు గంగారపు హరిబాబు, సీనియర్ నాయకులు ఉప్పలపాటి బాబు రావు,సురేంద్ర నాయుడు, దేవాజీ,దాము,అర్జున,జ్ఞాను చౌదరి,ధరణి,మాధవరావు,కృష్ణమూర్తి పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు

నాయుడుపేట స్వర్ణసాగరం జూలై 12



రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ ను నాయుడుపేట పట్టణానికి చెందిన బిజెపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ధర్మవరం పోలీస్ గెస్ట్ హౌస్ లో ఉన్న మంత్రి సత్య కుమార్ ను కలసిన బిజెపి ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్,జిల్లా బీజేపీ మాజీ కార్యదర్శి, నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశా చెంచు కృష్ణయ్య, మాజీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొపొల్లు సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు పుట్టు వీరయ్య లు మంత్రికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెళ్లకూరు మండలం జీలపాటూరు గ్రామానికి చెందిన 6 లైన్ల రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని మంత్రికి వినత పత్రం అందజేశారు. అందుకు స్పందించిన మంత్రి సత్య కుమార్ తిరుపతి జిల్లా కలెక్టర్ తో చర్చించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పేట బిజెపి నేతలు తెలియజేశారు.

# మాజీ సభాపతి యనమల రామకృష్ణుడు కుటుంబ సమేతంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనం







స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

మాజీ సభాపతి యనమల రామకృష్ణుడు కుటుంబ సమేతంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనం: శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీమతి బొజ్జల బృందమ్మ యనమల కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, నాటి గోపాల్ గారిని స్మరించుకున్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనం: శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం సుధీర్ రెడ్డి తన స్వగృహంలో కొల్లు రవీంద్ర గారికి విందు ఏర్పాటు చేశారు.

# ఏడాడిలోనే అభివృద్ధికి.. అడుగులు...

## అందులో భాగమే నేడు ఇంటింటికి కూటమి ప్రభుత్వం తొలి అడుగు..?

## మంత్రులు మంటపల్లి రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్

గంగాధర నెల్లూరు: (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం (జూలై 12)





రాష్ట్ర అభివృద్ధి యాడాదిలోనే అడుగులు వేసిందని... అందులో భాగమే కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని వివరించడానికి ప్రతి గుమ్మం దగ్గరకు వచ్చామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు మంటపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంటపల్లి రాంప్రసాద్ రెడ్డి , విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ,నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లిడాక్టర్ వి.ఎం థామస్ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురజాల కిషన్ చంద్ , నియోజకవర్గం ఎసి సెల్ నాయకులు వి రాజన్ లు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు.

# మూడు నిమిషాల పాటకు రూ. 2కోట్లు



చాలా మంది హీరోయిన్ చిన్న వయసులోనే హీరోయిన్స్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతు న్నారు. అలా వచ్చిన వారు ఇప్పుడు సూపర్ హిట్స్ తో దూసుకుపోతున్నారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఒకరు. చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి అడుగుపెట్టింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె అందరూ హీరోలకు ఆమె ఫెవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. యంగ్ హీరోలందరూ ఆమెనే మొదటి ఛాయిస్ గా తీసుకుంటున్నారు. ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసిన ఆమె పేరే వినిపిస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? సినిమాల్లో హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే ఇప్పుడు స్పెషల్ సాంగ్స్ తోనూ అదరగొడుతుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.? ఆమె అందం, అభినయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. క్యూ ఎక్స్ ప్రేక్షన్స్ కు పెట్టింది పేరు ఆ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్, డాన్సింగ్ క్వీన్ శ్రీలీల. 2017లో కిస్ అనే కన్నడ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కన్నడలోనే పలు సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఆతర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిల్మ్ పెళ్లి సందడి (2021)తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పెళ్లి సందడి విజయం తర్వాత శ్రీలీలకు తెలుగు చిత్రాలలో పలు ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం శ్రీలీల చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి. పెళ్లి సందడి తర్వాత ధమకా సినిమాలో నటించింది. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్ట్రా ఆర్డినరీ మాన్, గుంటూరు కారం, నితిన్ రాబిన్ హుడ్ చిత్రాల్లో నటించింది. వీటిల్లో గుంటూరు కారం, భగవంత్ కేసరి కాస్త బాగా ఆడాయి. పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటిస్తుంది ఈ బ్యూటీ. అలాగే కిరిటీ హీరోగా నటిస్తున్న జూనియర్ సినిమాలోనూ నటిస్తుంది. అలాగే రీసెంట్ గా పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఈ సాంగ్ కోసం రూ. 2కోట్లు అందుకుంది ఈ చిన్నది.

# సంక్రాంతికి రఫ్ఫాడించడమే ఇక..!



మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర చిత్రంకి సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ లేవు. కాని దాని తర్వాత సెట్స్ పైకి వెళ్లిన అనీల్ రావిపూడి చిత్రానికి సంబంధించి ఆసక్తికర అప్‌డేట్స్ సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. ఈ సినిమా ఏ స్థాయిలో హైప్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మెగా అభిమానుల్లోనే కాకుండా, తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌పై వదంతులు జోరుగా వినిపిస్తున్నాయి. మెగాస్టార్ ఈ సినిమాలో తన అసలు పేరు 'శివశంకర్ వరప్రసాద్' పేరుతో పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సంక్రాంతి రిలీజ్ కావడంతో పండుగ నేపథ్యానికి తగ్గట్టుగా టైటిల్ ఉంటుందంటూ ఊహాగానాలు వినిపించాయి. అయితే తాజాగా 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే డిఫరెంట్ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఇంకా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ టైటిల్‌తో చిరు మంచి హిట్ కొట్టడం గ్యారెంటీ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాకి మరో హైలైట్.. విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్. ఇటీవలే ఈ విషయాన్ని వెంకటేష్ స్వయంగా ప్రకటించారు. చిరంజీవి పాత్ర డ్రిల్ మాస్టర్ శివశంకర్ వరప్రసాద్ అని తెలిసినప్పటి నుంచి వెంకటేష్ పాత్రపై కూడా ఆసక్తి పెరిగిపోయింది. ఇప్పటికే ముస్సోరిలో కీలక సీన్లు షూట్ కాగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఆగస్ట్ 22న చిరంజీవి బర్త్‌డే సందర్భంగా చిత్రబృందం భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసింది. అదే రోజు టైటిల్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్ వీడియోను విడుదల చేయనున్నారట. అయితే దీనికి సంబంధించి భారీ వేడుకని ప్లాన్ చేస్తున్నారని, అలానే ప్రమోషనల్ కార్యక్రమాలని కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. ఈ మూవీపై క్రేజ్ ఎలా ఉందంటే%ొ% షూటింగ్ పూర్తికాకముందే ఓటీటీ హక్కులు అమ్ముడుపోయాయి. అమెజాన్ ప్రైమ్ వీడియో దాదాపు రూ. 55%-%60 కోట్ల మధ్య డీల్ క్లోజ్ చేసినట్టు ఫిల్మ్ నగర్ టాక్. చిరంజీవి , అనిల్ రావిపూడి కాంబినేషన్‌పై ఉన్న నమ్మకంతోనే ప్రైమ్ ఈ బిగ్ డీల్‌కు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుండగా, కేథరిన్ ట్రెసా, గణేష్, బలగం మురళీధర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు .. ఈ భారీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్ చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

# ఎద పరువాలతో అదితి బుధతోకి గ్లామర్‌షో అదుర్స్



# ఒకేసారి నాలుగు పాత్రల్లో అల్లు అర్జున్



ఇంటర్నెట్‌డెస్క్: అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. '%ూూ% 22' (వర్కింగ్ టైటిల్)గా ఇది ప్రచారంలో ఉంది. ఇందులో అల్లు అర్జున్ రోల్‌కు సంబంధించిన కొన్నిరోజులుగా కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. ఆయన రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నారని మొదట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికర వార్త సినీ ప్రియులను ముఖ్యంగా అల్లు అర్జున్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ మూడు తరాలకు చెందిన నలుగురు వ్యక్తుల పాత్రల్లో కనిపించనున్నారని బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ మేరకు తాత, తండ్రి, ఇద్దరు కుమారులుగా ఆయన స్క్రీన్‌పై సందడి చేయనున్నారని టాక్. అట్లీ ఐడియాకు ఫిదా అయిన బన్నీ సైతం ఆయా లుక్స్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. మరోవైపు, హీరో లుక్స్‌కు సంబంధించి టీమ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ తాజాగా వచ్చిన కథనాలు నిజమైతే.. ఒక సినిమా కోసం విభిన్నమైన పాత్రల్లో అల్లు అర్జున్ నటించడం ఇదే తొలిసారి కానుండటం విశేషం. సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఇది ముస్తాబు కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికోసం చిత్రబృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థ ఈ సినిమా కోసం రంగంలోకి దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఇది నిర్మితం కానుంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇందులో మొత్తం ఐదుగురు హీరోయిన్స్ నటించనున్నట్లు టాక్. అందులో ఒకరు దీపికా పదుకొణె అని టీమ్ స్పష్టతనిచ్చింది. మిగిలిన హీరోయిన్స్‌కు సంబంధించి జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక, భాగ్యశ్రీ బోర్సే పేర్లు వినిపిస్తున్నాయి. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది.ఖ